నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
సోమవారం 8 జనవరి 2024
పేజీలు : 04




## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి

-విద్యానగర్ లోని పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి.
-పూర్ణకుంభ స్వాగతం పలికిన కాలనీవాసులు.
-అయోధ్య రాముల వారి అక్షింతలకు ప్రత్యేక పూజలు.

వివరాలు 2లో





# చిన్నన్నకు సముచిత స్థానమేనా..?

కాంగ్రెస్ సీనియర్ నేత రాష్ట్ర రాజకీయాల్లో సుపరిచితమైన మాజీ మంత్రి చిన్నారెడ్డికి త్వరలోనే సముచిత స్థానం దక్కేలా ఉంది. ఈ నెలాఖరు వరకు అధికారికంగా స్థానం పదిలం అయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిన్నారెడ్డికి టికెట్ ఇచ్చి చివరి నిమిషంలో మార్చారని చాలా పెద్ద నాయకుడైన చిన్నారెడ్డికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధిష్టానం వద్ద తన వాదనలు వినిపిస్తున్నట్లు శనివారం ఓ ప్రైవేటు ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి పేర్కొనడం నియోజకవర్గ కాంగ్రెస్ లోని చిన్నారెడ్డి అభిమానుల్లో జోష్ పెంచుతోంది.

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)
జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 7:

2

-ఎమ్మెల్సీ లేక నామినేటెడ్ పదవి దక్కే ఛాన్స్.
-చిన్నారెడ్డికి న్యాయం చేయనున్నట్లు ఓ ప్రైవేటు ఛానల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన.



## క్రికెట్ పోటీలు ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

-చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఆధ్వర్యంలో..

చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంలో డిప్యూటీ సీఎం పేరున క్రికెట్ కప్ నిర్వహించడం సంతోషకరం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు,రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేరున జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు.



2

# చిన్నన్నకు సముచిత స్థానమేనా..?

**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)** జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 7: కాంగ్రెస్ సీనియర్ నేత రాష్ట్ర రాజకీయాల్లో సుపరిచితమైన మాజీ మంత్రి చిన్నారెడ్డికి త్వరలోనే సముచిత స్థానం దక్కేలా ఉంది. ఈ నెలాఖరు వరకు అధికారికంగా స్థానం పదిలం అయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిన్నారెడ్డికి టికెట్ ఇచ్చి చివరి నిమిషంలో మార్చారని చాలా పెద్ద నాయకుడైన చిన్నారెడ్డికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అధిష్టానం వద్ద తన వాదనలు వినిపిస్తున్నట్లు శనివారం ఓ ప్రైవేటు ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ముఖ్యమంత్రి పేర్కొనడం నియోజకవర్గ కాంగ్రెస్ లోని చిన్నారెడ్డి అభిమానుల్లో జోష్ పెంచుతోంది. చిన్నారెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం చివరి నిమిషంలో టికెట్ మార్చినప్పటికీ ఆయన పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయడంతో స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డి గెలుపొందారు. దీంతోపాటుగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రాజకీయ విశ్లేషకులు చిన్నారెడ్డికి సముచిత గౌరవం దక్కుతుందని లెక్కలేసుకుంటున్నారు. ఈ లెక్కలన్నింటినీ కొందరు కొట్టి పారేసినప్పటికీ అవే వాస్తవం అనే రీతిలో ముఖ్యమంత్రి ప్రకటన వెలువడడం రాజకీయ వర్గాల్లో చిన్నారెడ్డి స్థాయిపై విస్తృత స్థాయి చర్చ జరుగుతోంది. ఈ నెలాఖరు లోపు చిన్నారెడ్డి స్థాయి పదిలంగా ఉండబోతుందని పక్కాగా రాజకీయ అభిప్రాయానికి రాజకీయ పార్టీలు వచ్చేశాయి.

ఎమ్మెల్సీ నా ప్లానింగ్ బోర్డ్ నా

మాజీ మంత్రి చిన్నారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇస్తారా లేక ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పిస్తారా అనే చర్చలు వనపర్తిలో జోరందుకున్నాయి. కొందరు ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రి పదవి కట్టబెడతారని చర్చించుకుంటూ ఉండగా మరికొందరు ఎమ్మెల్సీ పదవికే పరిమితం చేస్తారని మాట్లాడుకుంటున్నారు. ఇంకొందరు నామినేటెడ్ పోస్ట్ అయిన ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పిస్తారని ఎవరికి తోచిన రీతిలో వారు లెక్కలు వేస్తున్నారు. ఏది ఏమైనా చిన్నారెడ్డి స్థానం సముచితంగా ఉంటుందనేది మాత్రం ఖాయంగా కనిపిస్తోంది.

## పురపాలక సంఘ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్ రావు (విష్ణు) దశదినకర్మలో ఘన నివాళులర్పించిన నాయకులు




**మిర్యాలగూడ జనవరి : 07 (నేటి ఫోకస్ న్యూస్)** మిర్యాలగూడ పురపాలక సంఘ వైస్ చైర్మన్ కుర్ర కోటేశ్వర్ రావు (విష్ణు) గత నెల 26న మృతి చెందగా మిర్యాలగూడ పట్టణం నందిపహాడ్ రోడ్ లో గల టీ.ఎన్.ఆర్ గార్డెన్స్ నందు వారి సంతాప సభను ఏర్పాటు చేశారు... ఇట్టి సంతాప సభలో పాల్గొని విష్ణు గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళలర్పించిన శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు మంకెన కోటిరెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తెలంగాణ రాష్ట్ర అగ్రోస్ మాజీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహ రెడ్డి, జూలకంటి రంగారెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బందు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మరియు నల్లగొండ జిల్లా డీ.సీ.ఎం.యస్. చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ విష్ణు గారి మరణం పార్టీకి తీరని లోటుఅని, పార్టీకు వారు చేసిన సేవలను స్మరించుకున్నారు, భాస్కర్ రావు మాట్లాడుతూ పార్టీకి విష్ణు అందించిన సేవలు అనిర్వచనీయమని, పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో నిబద్దతతో పని చేశారని, ఆయన లేని లోటు ఎవ్వరు తీర్చలేనిది అన్నారు, అంతకు ముందు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరలని 2 నిమిషాల పాటు మౌనం పాటించారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటి రెడ్డి, మాజీ జడ్.పి చైర్మన్ సీ.డీ రవి కుమార్, యువ నాయకులు గుత్తా అమిత్ రెడ్డి, నల్లమోతు సిద్దార్థ, జిల్లా కొ ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ చిట్టిబాబు నాయక్, మండల పార్టీ అద్యక్షులు, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, రైతు సంఘం జిల్లా మాజీ అద్యక్షులు నామిరెడ్డి యాదగిరి రెడ్డి, బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాక్స్ చైర్మన్లు, పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎం.పి.టీ.సీ లు, బి.అర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు, విష్ణు గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విష్ణు గారి ఆశయ సాదనకు కృషి చేస్తామన్నారు .

## రావినూతల గ్రామంలో ఘనంగా పూర్వ విద్యార్థుల కలయిక

**-ఆనాటి గురువులకు ఘన సన్మానం**

**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 07:**
పదవ తరగతి పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.మండల పరిధిలోని రావినూతల గ్రామంలో కొమ్మినేని నరసయ్య పార్వతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యా సంవత్సరంలో1995-1996 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పాఠశాల ప్రధానపాధ్యాయులు దామాల పుల్లయ్య అధ్యక్షత వహించగా, ముఖ్యతిధిగా తాసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని కుటుంబాల పరిస్థితిలను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ పాఠశాలలు విద్యను అభ్యసించిన రోజులలో గత స్మృతులను నెమరు వేసుకున్నారూ.పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు.ఈ పూర్వ విద్యార్థులు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో ఎవరైనా సతమతమవుతున్న అందరూ కలిసికట్టుగా వారికి ఆర్థిక సాయం అందిస్తామని అలానే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తమ గురువులైన మల్లికార్జునరావు,జనార్ధన్ రావు,హనుమంతరావు,పీఈటి వీరభద్రం,రాంబాబు, వెంకటేశ్వరరావు, ఎం వెంకటేశ్వర్లు, సీఎంఓ రాజశేఖర్ లకు సాలువాలు కప్పి సన్మానించి మెమొటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెంకటేశ్వర్లు, కూరపాటి సురేష్,గమిడి కొండలు, షేక్ నాగుల్ మీరా,టి రమేష్, బి రమేష్, ఈ రమేష్, భాస్కర్, వి రామకృష్ణ, అప్పారావు, రాము,మల్సూర్, వై వెంకటేశ్వర్లు,కే సురేష్, వాసు,వీర రాఘవయ్య,ఆదిలక్ష్మి, పుష్పలత,రమాదేవి,అరుణ,జహారా బేగం, బేగం, ఎస్కె గౌస్య, తిరుపతమ్మ, కనకదుర్గ,శ్రీలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి.



**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్)** జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 7: నిత్యం ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని 9వ, వార్డు విద్యానగర్ కాలనీలో గల పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసి గుట్ట రవి సాగర్ అర్చకులు ఈశ్వరా చారిల నేతృత్వంలో మహిళలు, కాలనీవాసులు ఎమ్మెల్యే మేఘారెడ్డికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయ ప్రదక్షిణ చేసిన తర్వాత అర్చకులు ఈశ్వర చారి ఎమ్మెల్యే మేఘారెడ్డికి వేదాశీర్వచనం చేశారు. అలాగే అయోధ్య రాముల వారి అక్షింతలకు పూజలు చేసి కాలనీవాసులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మెగారెడ్డిని కాలనీవాసులు పూల బొకేలు అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెగా రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితోపాటు కాలనీలో నెలకొన్న సమస్యలను తన ఎమ్మెల్యే నిధులతో పాటు ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా కాలనీ వాసుల ఆహ్వానం మేరకు పంచముఖి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న సందర్భంగా వారు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చిన్న నాగన్న జగన్ శ్రీనివాసులు భాస్కర్ రవి నరసింహారెడ్డి పురుషోత్తం శెట్టి వెంకటస్వామి ఆంజనేయులు రవి వెంకటేష్ టీచర్ శశివర్ధన్ మహిళలు దివ్య జ్యోతి లక్ష్మీ సునీత అశ్విని తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,చింతకాని జనవరి 07:**
చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామంలో డిప్యూటీ సీఎం పేరున క్రికెట్ కప్ నిర్వహించడం సంతోషకరం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు,రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పేరున జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం సంతోషకరమని భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డీసీఎం క్రికెట్ టోర్నమెంట్ను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేసేందుకు యువత ముందుండాలన్నారు.నేటి యువతరమే రాష్ట్ర అభివృద్ధికి కారకులని అభివర్ణించారు.యువకులు క్రీడలతో పాటు రాజకీయాలను సైతం రాణించాలని ఆకాంక్షించారు క్రీడా పోటీలను బట్టి పేరును నిర్వహించడం అభినందనీయమని క్రీడాకారులకు అండగా అండగా ఉంటామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో పందిళ్ళపల్లి గ్రామ సర్పంచ్ లింగం రేణుక, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, బొప్పారం గ్రామ సర్పంచ్ షేక్ గౌస్యబి , పందిళ్ళపల్లి ఎంపిటిసి ఓర్సు వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు ఇనుకుల్ల నాగసూరారెడ్డి, వాక వీరారెడ్డి బందెల నాగార్జున,ఇనుకుల్ల బ్రహ్మారెడ్డి ,లింగం రాధాకృష్ణ కూరపాటి రామ్మోహన్ రాజు,షేక్ ఆదం సాహెబ్, చట్టు వెంకటేశ్వర్లు సింగారపు మల్లి, క్రీడాకారులు సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక క్యాంప్ ను మండల ప్రజలు సద్వినియోగించుకోవాలి

**-మేఘ శ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి.పవన్ కుమార్**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 07:**



బోనకల్ ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపీ,షుగర్, కంటి ప్రత్యేక క్యాంపును సద్వినియోగించుకోవాలని మేఘశ్రీ హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ కోరారు.మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్ నందు బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే బిపీ, షుగర్ ప్రత్యేక వైద్య క్యాంపు ఆదివారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా హాస్పటల్ ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ . మాట్లాడుతూ.బీపీ, షుగర్ తప్పనిసరిగా మూడు నెలలకు ఒకసారి,అనారోగ్యంతో ఉన్నవారు ప్రతి నెల వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో నిర్వహించే బిపీ, షుగర్ క్యాంపు పేదలకు ఓ వరమన్నారు.ఈ క్యాంపును మండల ప్రజలు సద్వినియోగించుకోవాలని కోరారు.రూ.100 కే నిపుణులైన వైద్యులు పరీక్షించి, నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేయడం జరగుతుందన్నారు. సామాజిక సేవా దృక్పథంతో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ క్యాంపును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్, అర్ఎండబ్ల్యూఏ టీఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు ల చేతుల మీదుగా 100 మంది బిపీ, షుగర్ పేషంట్లకు మందులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, యంగల గిరి,సీపీఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్, బీజేపీ నాయకులు ఏనుగు సుమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయి

-చెలిమిళ్ళలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే మెగారెడ్డి.





వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 7: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మండలం చెలిమిళ్ళలో ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా లీగ్ మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రీడాకారులు చెలిమిళ్ళలో పెద్ద ఎత్తున క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం శుభసూచకమని అన్నారు. గొడవలకు తావు లేకుండా క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఓటమి విజయానికి దారి తీస్తుందని సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ ఆర్గనైజర్ శివ ధూపం సర్వేశ్ కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ మాజీ డైరెక్టర్ రాములు, రాములు యాదవ్ బీరం రాజశేఖర్ రెడ్డి భాను ప్రకాష్ రెడ్డి సునీల్ కుమార్ వినయ్ శివసాయి రాజు రాజా గౌడ్ అంజి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో ప్రజల పాలన కార్యక్రమం



ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి

సదాశివపేట పట్టణంలోని 20 వార్డ్ కౌన్సిలర్ ఆకుల శివ ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఆకుల శివ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఆరు గ్యారెంటీల పథకంపై వార్డు ప్రజలకు వివరించడం జరిగింది ఆరు గ్యారెంటీలను లబ్ధిదారులందరూ వినియోగించుకోవాలన్నారు జనవరి 6 వరకు ఆరోగ్యారంటీల దరఖాస్తును వార్డుకు సంబంధించిన ఇన్చార్జి ఆఫీసర్ కు సమర్పించాలన్నారు మీరు ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తర్వాత 6 గ్యారంటీలకు మీరు అర్హులు అవుతారన్నారు ఈ ఆరు గ్యారంటీ లను ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం దృష్టిలో పెట్టుకొని ఈ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు మున్సిపాలిటీ అధికారులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల్ నంది కంది గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమం



ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి

శనివారం నాడు నంది కంది గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా నంది కంది గ్రామ ఉపసర్పంచ్ నల్లోల్ల సునీల్ కుమార్ లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నంది కంది గ్రామ ఉపసర్పంచ్ నలోల్ల సునీల్ కుమార్ మాట్లాడుతూ అర్హులందరూ ఆరు గ్యారెంటీలను గృహలక్ష్మి రైతు భరోసా చేయూత గృహ జ్యోతి యువ వికాసం ఇందిరమ్మ ఇల్లు ఈ పథకాలన్నీ కూడా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపిటిసి సుధ సుధాకర్ మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్టూర్ లో 'మెగా' రక్తదాన శిబిరం.

-పెద్దమందడి ఎంపీపీ రఘు ప్రసాద్.



వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 7: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దమందడి మండలం వెల్టూర్ లో 'మెగా' రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ రఘు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని సర్పంచులు ఉప సర్పంచ్ లు ఎంపీటీసీలు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## చోప్పకట్లపాలెం గ్రామంలో జరిగే "జీనియస్ సీజన్" - 3 ని జయప్రదం చేయండి

-పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు "పల్లా కొండలరావు"

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 07:



బోనకల్ సంక్రాంతి సందర్భంగా మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామంలో జరిగే జీనియస్ సీజన్ - 3 ని జయప్రదం చేయాలని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు విజ్ఞప్తి చేశారు. శనివారం బోనకల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీనియస్ షో వివరాలు తెలిపారు. జీనియస్ సీజన్ 3 లో పాల్గొనేందుకు తెలుగు ప్రజలందరూ అర్హులే అన్నారు. రు. 100 ఎంట్రీ ఫీజు చెల్లించి ఫోటో, పేరు, అడ్రస్, మొబైల్ నంబర్ వివరాలతో జనవరి 11 వ తేదీ సాయంత్రం 5గంటలలోపు పేరు నమోదు చేసుకోవాలి. వివరాలకు 9866925937 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చు. జనవరి 12 న మొదటి భాగం వ్రాత పరీక్ష ఉంటుంది. ఇందులో పది మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు 10 మార్కులకు, పది డైరెక్ట్ ప్రశ్నలు ఒక్క పదంతో సమాధానం వ్రాసేవి 10 మార్కులకు, ఒక్క ఐదు మార్కుల ప్రశ్న ఉంటుంది. ఇందులో మార్కుల ఆధారంగా టాప్ గా నిలిచిన 10 మందికి రెండవ భాగం ఐదు రౌండ్లతో ట్యాలెంట్ షో ఉంటుంది. వీరు 13,14 తేదీల్లో పిలిచినప్పుడు షోలో పాల్గొనేందుకు అందుబాటులో ఉండాలి. మొదటి రౌండ్ 'పోరాడితే పోయేదేమీ లేదు అజ్ఞానం తప్ప' లో ఐదు ప్రశ్నలకు డైరెక్ట్ గా సమాధానం చెప్పాలి. ప్రతి సరైన సమాధానంకు రెండు మార్కులు లభిస్తాయి. రెండో రౌండ్ 'తొందరపడకు సుందర వదనా!' లో ఐదు మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఉంటాయి. అటెంప్ట్ చేసిన ప్రశ్నకు సరైన సమాధానం ఇస్తే రెండు మార్కులు, తప్పు సమాధానానికి మైనస్ రెండు మార్కులు, క్విట్ అయితే సున్న మార్కులు లభిస్తాయి. మూడో రౌండ్ 'యూ ఆర్ ది స్పీకర్ ' లో 'వ్యవసాయం పండుగలా మారాలంటే ఎవరు ఏం చేయాలి?' అనే అంశంపై పది నిమిషాలలోపు ఉపన్యాసం చెప్పాలి. గరిష్టంగా పది మార్కులు లభిస్తాయి. నాలుగో రౌండ్ 'చిత్రం భళారే విచిత్రం ' లో మీకిచ్చిన చిత్రాన్ని ఐదు నిమిషాలు పరిశీలించాక అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. గరిష్టంగా పది మార్కులు లభిస్తాయి. ఐదో రౌండ్ ' సినిమా చూపిస్త మామ ' లో ఐదు తెలుగు సినిమా క్లిప్పింగ్స్ చూసి అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. ప్రతి సరైన సమాధానంకు రెండు మార్కులు లభిస్తాయి. ఐదు రౌండ్లలో సాధించిన మార్కుల ఆధారంగా టాప్ 3 విజేతలకు ప్రథమ బహుమతి రు. 10వేలు, ద్వితీయ బహుమతి రు. 5వేలు, తృతీయ బహుమతి రు. 2వేలు తో పాటు సర్టిఫికెట్ లను జనవరి 14 న జరిగే బహుమతి ప్రధాన సభలో ఇవ్వడం జరుగుతుంది. గ్రామ స్థాయిలో ముగ్గులు, పాటలు, డిబేట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు భారత రాజ్యాంగం, సైన్స్ అండ్ టెక్నాలజీ, నదులు - ప్రాజెక్టులు, పుస్తకాలు -రచయితలు, దేశాలు -రాజధానులు, ప్రదేశాలు -మారుపేర్లు, సినిమా, క్రీడలు, ఆవిష్కరణలు, ప్రముఖులు -బిరుదులు అనే టాపిక్స్ ప్రిపేర్ కావాలని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ కార్యదర్శి బోయినపల్లి అంజయ్య, కోశాధికారి కొండేటి అప్పారావు, రచ్చ మధు, మార్కపుడి బ్రహ్మం లు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని యువతిని కాపాడిన మధిర టౌన్ ఎస్ఐ రాజేష్ మరియు ఆర్కే ఫౌండేషన్

(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,మధిర జనవరి 07:



మధిర వైయస్సార్ సర్కిల్ ట్రెండ్స్ ఎదురుగా రాత్రి రెండు గంటల సమయంలో మతిస్థిమితం లేని యువతి రైలు దిగి ఎటు వెళ్ళాలో తెలియక రోడ్డుపై కూర్చోవడంతో అర్ధరాత్రి 2 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మధిర టౌన్ ఎస్ఐ రాజేష్ ఆమె దయనీయ పరిస్థితి గమనించి ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ సహకారంతో అనాధ ఆశ్రమానికి తరలించి తదుపరి తమ బంధువుల ఆచూకీ తెలుసుకొని వారికి సమాచారం అందించి ఆదివారం నాడు వారి తల్లిదండ్రులకు గుర్రం సునీత 25 అనే యువతిని అప్పగించడంతో తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. మతిస్థిమితం లేక భర్త పాపను వదిలి నెల రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయిన సునీత ఆచూకీ తెలియజేయడంతో సంతోషంతో యువతిని హక్కున చేర్చుకోవడంతో పలువురికి కంటతడి పెట్టించింది. అత్యంత దుర్భర పరిస్థితులలో రోడ్డుపై దయనీస్థితిలో కనపడిన యువతి సునీతను అత్యంత బాధ్యతతో ఆర్కే ఫౌండేషన్ వారికి అప్పగించి తదుపరి వారి బంధువులకు కూడా సమాచారం అందించడంతో మధిర పట్టణ ప్రజలు మధిర టౌన్ ఎస్సై రాజేష్ ని మరియు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ లను అభినందించారు.

## ఉప ముఖ్యమంత్రి ని కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్

(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు జనవరి 07:



మధిర ఉపముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్కమల్లు ని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్, పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం కిషోర్ కుమార్ సూచనలతో స్థానిక సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ నాయకులు భూక్యా భద్రు నాయక్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సారగట్ల మైసమ్మ దర్శించుకొని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ జనవరి 7



చారకొండ మండలం తొలకలపల్లి గ్రామంలో ఉన్నటువంటి సారగట్ల మైసమ్మ తల్లిని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తను భారీ మెజార్టీతో గెలవాలని తుర్కలపల్లి గ్రామస్తులు సార్లగట్ట మైసమ్మ ను మొక్కుకున్నారు కావున వారి కోరిక మేరకు ఎమ్మెల్యే డాక్టర్ చెక్కుడు వంశీకృష్ణ తుర్కలపల్లి గ్రామానికి వెళ్లగా గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కు ఘన స్వాగతం పలికినారు అక్కడనుండి సార్లగట్ట మైసమ్మ తల్లిని దర్శించుకుని మొక్కు తీర్చుకున్నారు ఈ కార్యక్రమంలో చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జెడ్పిటిసి బాలాజీ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోపతయ్య, మరియు స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## దోమకొండ సంస్థానంలో బైరోజు సోదరులకు ఘన సన్మానం.





**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జి. శ్రీనివాస్ యాదవ్ జగత్ పల్లి జనవరి 7 :** దోమకొండ సంస్థానంలో నిర్వహించిన"తెలుగు సాహితీ అభ్యున్నతికి తెలంగాణ సంస్థానాల వారి సేవ సదస్సు"కార్యక్రమంలో వక్తలుగా పాల్గొన్న బైరోజు చంద్ర శేఖర్, డా.బైరోజు శ్యాం సుందర్ లను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.శనివారం కామారెడ్డి జిల్లా దోమకొండలో జరిగిన సంస్థానాల సాహిత్య ,సామాజిక సేవ కార్యక్రమంలో బైరోజు చంద్ర శేఖర్ "వనపర్తి సంస్థానం సాహిత్య, సామాజిక సేవ"అనే అంశంపై, డా. బైరోజు శ్యాం సుందర్ "గోపాలపేట సంస్థానం సాహిత్య సామాజిక సేవ" అనే అంశాలపై ఉపన్యసించినందుకు గాను ఆ సంస్థాన వారసుడు అనిల్ కామినేని ఘనంగా సత్కరించారు. దాదాపు నలభై మంది కవి పండితులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య తంగడ కిషన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అతిథులుగా అడిషనల్ కలెక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి,కవులు వైద్యం వేంకటేశ్వరాచార్యులు, అయాచితం నటేశ్వర శర్మ,వనపర్తి,కొల్లాపూర్,ఆత్మకూర్,సీరణంపల్లి ప్రాగటూర్,మునగాల మున్నగు సంస్థానాల వారసులు హాజరయ్యారు.దోమకొండ సంస్థానంలో బైరోజు సోదరులు సన్మానం అందుకోవడం పట్ల సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,ప్రతినిధులు కందూరు నారాయణ రెడ్డి,యస్.చంద్రశేఖర్,గణేష్ కుమార్,మద్దిలేటి,రాములు యాదవ్, బండారు శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రా కదలిరా! కార్యక్రమానికి తరలి వెళ్లిన బోనకల్లు తెలుగు తమ్ముళ్లు



**(నేటి ఫోకస్ న్యూస్)ప్రతినిధి మాగి ముఖేష్, బోనకల్లు జనవరి 07:** బోనకల్ ఆదివారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్న రా కదలిరా కార్యక్రమానికి బోనకల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా కదలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొర పాలన పోయి ప్రజా పాలన వచ్చినట్టుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా సైకో పాలన పోయి సైకిల్ పాలన వస్తుందని అన్నారు.రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ తిరిగి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో నడిపించడానికి చంద్రబాబు నాయుడు లాంటి నాయకుడు కావాలని రాబోయే ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు చిత్తశుద్ధితో పనిచేసే తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మైనేని రవికుమార్, కొంగర జగన్, ఏసు పోగు నాగేశ్వరరావు, తూము పురుషోత్తమరావు, మండెపూడి గోర్కే మండపూడి మోహన్ రావు,గొల్లపల్లి నాగ మల్లేశ్వరరావు, పారా వెంకటేశ్వరరావు, వనమా అశోక్, బొగ్గవరపు రామచంద్రయ్య, తోటకూర వెంకటేశ్వరరావు, మంద నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ నేటి ఫోకస్ న్యూస్ జనవరి 7:** నాచారం డివిజన్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నాచారం రెడ్డి సంక్షేమ సంఘం నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని గజమాల మరియు శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు మేకల ముత్యంరెడ్డి అశ్వద్ధామ రెడ్డి శ్రీనివాసరెడ్డి రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి రవీందర్ రెడ్డి మరియు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లా సదాసిపేట పట్టణంలో తపస్య యోగా సెంటర్ ప్రారంభం





**ఉమ్మడి మెదక్ జిల్లా నేటి ఫోకస్ న్యూస్ భామిని రఘుపతి**

సదాశిపేట పట్టణంలో బంగారు మైసమ్మ దేవాలయము అట్కర్ పేట్ యోగ వ్యక్తిత్వ సంస్కృతిగా ఉపన్యాస కేంద్రము ఏర్పాటు జరిగినది ఈరోజు అనగా ఉదయము:11-30 నిమిషములకు పూజా కార్యక్రమం చేసి సెంటర్ను ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా శ్రీ బసవరాజ్ సార్, శ్రీనివాస్ మూర్తి, శ్రీ కూచి శ్రీనివాస్, శ్రీ ఛిల మల్లనన్న ముఖ్య అతిథులుగా హాజరైనారు ఈ కార్యక్రమంలో తమ యొక్క ఆధ్యాత్మిక వివేచనాలు యోగా విశిష్టతను వరించారు యోగా చేయటము ద్వారా మనము యోగ, ఆసనాలు, ముద్రల ద్వారా 400 పైగా రుక్మతలను నయము చేసుకోవచ్చును. వ్యాయామం చేస్తే కేవలము శారీరక దృఢత్వము మాత్రమే వస్తుంది. కానీ యోగా చేయడం ద్వారా శారీరక మానసిక మరియు ఆధ్యాత్మిక పురోగతి పొందవచ్చును. యోగా చేయడం ద్వారా అనేక లాభాలు కలుగుతాయి. యోగనిద్ర, ధ్యానము అభ్యాసము వలన ఆనందము, ప్రశాంతత కలుగుతాయి, మంచి ఆరోగ్యము చేకూరుతుంది. అందుకే మన పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యము" అని అన్నారు శరీర రుగ్మతలు మానసిక రుగ్మతలు జ్వరము ఆధ్యాత్మిక ప్రయోజనాలు చేకూరుతాయని ప్రసంగించారు ముఖ్యంగా మన సదాశివపేట పట్టణంలో ఇలాంటి కార్యక్రమం జరపడం మనమందరం కూడా అదృష్టంగా భావించాలని తెలియజేశారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగము చేసుకోవాలని అదేవిధంగా యోగా గురువు అయినటువంటి చింతకింది నరేష్ కుమార్ గారిని అభినందించారు

## దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా జరగాలి...

**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 07:**



దరఖాస్తుల కంప్యూటరీకరణ వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. ఆదివారం ఐ.డి. ఓ.సి. లోని సమావేశమందిరంలో ప్రజాపాలన కార్య క్రమంలో అభయహస్తం క్రింద అమలు చేయబోతున్న పథకాల మంజూరికై ప్రజలు సమర్పించిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ ప్రగతిని అదనపు కలెక్టర్ డేవిడ్ తో కలిసి కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశగించిన గడువులోగా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చేపట్టాలన్నారు.అవసరమైతే అదనంగా కంప్యూటర్ ఆపరేటర్లను నియమించుకోవాలన్నారు. దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ పూర్తి అయినచోట సిబ్బందిని దరఖాస్తులు ఎక్కువగా ఉన్నచోట ఏర్పాటుచేసి నిర్ణీత వ్యవధిలో పూర్తిచేయాలన్నారు.ఆకస్మికంగా పర్యవేక్షణ చేపడతామన్నారు. అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా చేపట్టేలా పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమీషనర్ లు పాల్గొన్నారు.

## మోజర్లలో జిల్లా స్థాయి టికెట్ టోర్నమెంట్ పోటీలు.

### -గ్రామీణ స్థాయి నుంచే ప్రతిభగల క్రీడాకారులు పుట్టుకొస్తారు.

### -డిసిసి కార్యదర్శి మొగిలి సత్యా రెడ్డి.




**వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) జనవరి 7:** పెద్దమందడి మండలం మోజర్ల గ్రామంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభమయ్యాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించే జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను డిసీసీ కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో జిల్లా వ్యాప్తంగా 33 టీంలు పాల్గొంటున్నట్లు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు. ప్రథమ బహుమతి విజేతకు మొగిలి సత్య రెడ్డి 30 వేల నగదు బహుమతిని ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గట్టు మన్యం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెంటన్న యాదవ్ అధ్యక్షులు ఐ సత్య రెడ్డి నాయకులు గట్టు దయాకర్ త్రినాథ్ గట్టు రాజు భాయ శ్రీనివాసులు గట్టు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కవి నాల్లం శ్రీనివాస్ కు సన్మానం..

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)జనవరి 07:**

ఆదికవి నన్నయ నడిచిన రాజమండ్రి గైట్ కళాశాల ప్రాంగణం లో ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు చైతన్య రాజుల సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులపాటు చేపట్టిన రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరుగుతున్న సందర్భంగా కవి సమ్మేళనం లో పాల్గొని కవితా పఠనం చేసినందుకు నిర్వాహకులు ఆంధ్ర సారస్వత పరిషత్ జాతీయ సమన్వయకర్త డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, కొత్తగూడెం రాజేష్ డాక్టర్ కే టి పద్మ,ల చే మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కవి నాల్లం శ్రీనివాస్ కు అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా సభ నిర్వాహక పెద్దలు ప్రశంస పత్రం మెడల్స్ ను అందిస్తూ సత్కరించారు. అనంతరం కవి నాళ్ళం శ్రీనివాస్ మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన నిర్వాహక అతిరథ మహారథులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు..

